క్లుప్తంగా

వీవోఏలకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాజిద్ అలీ



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పటాన్‌చెరు టౌన్: వీవోఏలకు కనీస వేతనం పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాజిద్ అలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీసం రూ.15 వేలు పెంచాలంటూ గుమ్మడిదల మండల వీవోఏలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాజిద్ అలీ మాట్లాడుతూ... ప్రస్తుతం వీవోఏలకు వచ్చే బడ్జెట్ సమావేశాల్లో వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి



శ్మశానవాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్ప నగేశ్

రామచంద్రాపురం(పటాన్ చెరు): రామచంద్రాపురం స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ అన్నారు. బుధవారం స్మశాన వాటిక సుందరీకరణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మశాన వాటికలో మొక్కలను పెంచాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఎక్కడ లేని విధంగా హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, సమ్మయ్య, శంకర్, శ్రీనుపాల్గొన్నారు.

పోలీస్ నియామకాల్లో తప్పులను సరిచేయాలి

యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాగరాజు



జోగిపేటలోయువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపడుతున్న దృశ్యం

జోగిపేట(అందోల్): పోలీస్ నియామకాల్లో జరిగిన తప్పులను వెంటనే సరిచేయాలని యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాగరాజు అన్నారు. అందోల్ మండల యువజన కాంగ్రెస్ బుధవారం హనుమాన్ చౌరస్తాలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా యువజన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మల్లేశం, అందోల్ మండల యువజన అధ్యక్షుడు ప్రవీణ్‌లు మాట్లాడుతూ పోలీస్ నియామకాల్లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం వెంటనే సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాకూర్ ఉప సర్పంచ్ అజయ్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఉర్సు

హత్నూర(సంగారెడ్డి): షారుల్లా షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు గంధం ఊరేగింపు నిర్వహిస్తారు. శుక్రవారం ఉర్సు ప్రారంభమవుతుందన్నారు.

టెన్త్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలి

సదాశివపేట(సంగారెడ్డి): ఉపాధ్యాయుల సూచనలు పాటించి క్రమశిక్షణ పట్టుదలతో చదువుకుని పదోతరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఎంఈఓ దండు అంజయ్య పేర్కొన్నారు, బుధవారం పట్టణంలోని కస్తూర్బాగాంధి బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, సీఆర్పీ, రాజేశ్వర్ పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

పటాన్‌చెరు: పదో తరగతి బీరంగూడ విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎడ్ల రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఆల్‌ఇన్‌వన్ బుక్స్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పద్మావతి, మాజీ వార్డు సభ్యుడు లక్ష్మయ్య, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

గుంజోటిలో బస్తీ బాట

న్యాల్‌కల్(జహీరాబాద్): గుంజోటిలో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిద్ధు రావణ్ బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కూడా సక్రమంగా సరఫరా కావడం లేదని స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఎండీ.ఇంతియాజ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శిగా ఫయాజ్, ట్రెజరర్‌గా శ్రీకాంత్, ఆర్గనైజర్‌గా శ్రీనివాస్ తదితరులు ఎన్నికయ్యారు.

బూడిదతో ఇబ్బందులు



గడ్డపోతారం పారిశ్రామిక వాడ

- గడ్డపోతారం పారిశ్రామిక వాడలో ఇబ్బందులు
- నిబంధనలు పాటించని యజమానులు

జిన్నారం(పటాన్‌చెరు): నేడు బొగ్గును అనేక అవసరాలకు ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు బొగ్గు అవసరం. కొన్ని పరిశ్రమలు బొగ్గును కాల్చి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. బొగ్గును కాల్చే సమయంలో వెలువడే బూడిదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు చెబుతున్నారు. కానీ పరిశ్రమల యజమానులు ఎలాంటి నిబంధనలు పాటించకపోవడం వల్లే బూడిద వెలువడుతుందని స్థానికులు చెబుతున్నారు. బూడిద వెలువడే పరిశ్రమలపై పీసీబీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిన్నారంలోని గడ్డపోతారం పారిశ్రామిక వాడలో బొగ్గును కాల్చే సమయంలో వెలువడుతున్న బూడిద ప్రమాదకరంగా మారింది. అది గాలిలో కలవడంతో ప్రజలు గాలిని పీల్చుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. పీల్చే గాలిలో బూడిద చేరడంతో శ్వాసకోశ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందంటున్నారు. ఇళ్లపై, పార్కింగ్ వాహనాలు, ఆరబెట్టిన బట్టలపై బూడిద చేరుతుందని చెబుతున్నారు. గత నెల రోజుల నుంచి ఈ సమస్యతో పారిశ్రామిక వాడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పీసీబీ అధికారులు బూడిదను గాలిలోకి వదులుతున్న పరిశ్రమలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక జనం కోరుతున్నారు.

బూడిద గాలిలో కలుస్తుంది



బూడిద గాలిలో కలవడంతో పీల్చే గాలి కలుషితమవుతుంది. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఈ విషయమై పీసీబీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశాం. పరిశ్రమలు నిబంధనలను పాటించాలని కోరాం.

–శంకర్‌ముదిరాజ్, గడ్డపోతారం

అన్ని మతాల సారాంశం ఒక్కటే

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: ప్రపంచంలోని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం గ్రామ పరిధిలోని పీఎస్ఆర్ టౌన్షిప్‌లో ఐ.పి.సి. షాలెం నూతన చర్చిని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో క్రైస్తవుల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్, చర్చి కమిటీ ప్రతినిధులు పాస్టర్ ఏ.మాత్యుబాబు, వివిఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): ప్రతీ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శివానగర్ గ్రామంలో రూ.80లక్షల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలకు రూ.2లక్షల విలువైన ఫర్నీచర్‌ను ఆయన అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేలా నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ రేఖ, ఎంపీటీసీ సభ్యురాలు సంతోష్, కృష్ణా, మహేశ్, వెంకటే శం గౌడ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా కంటి వెలుగు



కల్హేర్: కల్హేర్(నారాయణఖేడ్): కంటి అద్దలు తొడిగిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): కంటి వెలుగును పటిష్టంగా చేపట్టాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సూచించారు. మండలంలోని అలీఖాన్‌పల్లిలో కంటి వెలుగును ఆయన ప్రారంభించారు.

ఖానాపూర్(కె)లో కల్హేర్‌కు చెందిన గైనికాడి సంజీవ్‌గౌడ్ ఆస్పత్రి ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంసింగ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు అలీ, ఎంపీడీఓ సంగ్రామ్, ఎంపీఓ శ్రీనివాస్, సర్పంచ్ కిష్టారెడ్డి, నాయకులు గుర్రపు జలంధర్ పాల్గొన్నారు.

'విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి'



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ చిట్టిబాబు

జోగిపేట(అందోల్): చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అన్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఆకుల అంజయ్య జ్ఞాపకార్థం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను బుధవారం కౌన్సిలర్ చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగ సురేష్, హరికృష్ణా గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు డాకూరి వెంకటేశం పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

మునిపల్లి(అందోల్): ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ బహుమతులు ప్రదానం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ వీరేశం, సిబ్బంది లింగం పాల్గొన్నారు.

ముస్తాబైన పంచవటి క్షేత్రం



పంచవటి క్షేత్రంలో జ్యోతిర్లింగాలు

న్యాల్‌కల్(జహీరాబాద్): చుట్టూ పచ్చని పొలాలు..ఎత్తైన కొండలు...పక్కనే జలజల పారే నది..సమీపంలో పంచవటి క్షేత్రం. న్యాల్‌కల్ మండల పరిధిలోని రాఘవాపూర్-హుమ్నాపూర్ గ్రామాల శివారులో రెండో బాసరగా విరాజిల్లుతున్న శారదాదేవి ఆలయంలో 26 నుంచి 28 వరకు మూడు రోజుల పాటు ఉత్సవాలు భారీ ఎత్తున నిర్వహించేందుకు ఆశ్రమ పీఠాధిపతి సకలమత స్థాపితుడు కాశీనాథ్ బాబ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి



జహీరాబాద్: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



జోగిపేట(అందోల్): ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్



న్యాల్‌కల్(జహీరాబాద్): తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



పటాన్‌చెరు: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నారాయణఖేడ్: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఖేడ్‌లో బుధవారం ఆర్డీఓ కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన రహదారిగుండా ప్రదర్శన నిర్వహించారు. అర్హులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి కృషిచేస్తానన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, ఎస్సై వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ మురళీధర్ పాల్గొన్నారు.

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యార్థులు, అధికారులు ప్రజాప్రతినిధులు ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయం ఎదుట ఓటు నమోదుపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజావెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తహసీల్దార్ పరమేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి పాల్గొన్నారు.

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లో పాఠశాలల విద్యార్థులతో అధికారులు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ ప్రభులు, ఎస్ఐ ఏడుకొండలు, సర్పంచ్ కేధారినాథ్ పాటిల్‌లు ఓటరు దినోత్సవం ప్రత్యేకతలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీటీ రాజు, ఆర్ఐలు ప్రభాకర్, రాంచందర్, ఎంపీఓ రాజేందర్ పాటిల్, శంకర్, శ్రీకాంత్, హెచ్ఎం విఠల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): ఝరాసంగం తహసీల్దార్ శ్రీనివాస్ ఓటు హక్కుపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ఓటర్లు, కొత్త ఓటరుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయక్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): మంచి పాలకులను ఎంచుకునే హక్కు ఓటుతోనే సాధ్యమని తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. కృష్ణారెడ్డి, ఆర్ఐ గణేష్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, ఎంపీపీ యాదమ్మ, కౌన్సిలర్లు విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, సతాని శ్రీశైలం, మొబిన్ పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): ఓటును ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ్‌సింగ్ రాథోడ్, కమిషనర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

కోహీర్(జహీరాబాద్): కోహీర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, అధ్యాపకులు వినేయ్‌కుమార్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు షాకీర్ అలీ, గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మోయిసిన్ పాల్గొన్నారు.

జహీరాబాద్: ఆర్అండ్‌బీ అతిథిగృహం వద్ద ఆర్డీఓ రమేష్‌బాబు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, పలు కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్‌లో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో అధికారులు, ప్రతిజ్ఞ చేసి, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంటోని, డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

వట్‌పల్లి(అందోల్): ఓటునమోదు చేసుకోవాలని రాధాబాయి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు శంబిరెడ్డి, ఆర్ఐ రుక్మోద్దీన్, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్దిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి శివాజీరావు పాల్గొన్నారు.

జహీరాబాద్: ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్‌బాబు, డీఎస్పీ రఘు, తహసీల్దార్ స్వామి, బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు, పురుషోత్తంరెడ్డి, బాబీ, సత్యం, ఉపేందర్, బండిమోహన్ పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమాబిందు, జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, అధ్యాపకులు సిద్దారెడ్డి, సుధాకర్, పాల్గొన్నారు.

ఓటర్ల దినోత్సవ ర్యాలీ

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్‌లో బుధవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఉమర్ పాషా, ఎంపీఓ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ అసద్ ఫారుఖ్ బమహెది, హెచ్ఎం మన్మథ కిశోర్ పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ,, తహసీల్దారు వెంకటేశ్, మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య, ఎంపీపీ బాలయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు ముద్దాయిపేట విజయ్‌కుమార్, లక్ష్మీకాంతరెడ్డి, డిప్యూటీ తహసీల్దారు ముకుందరెడ్డి, కళాశాల లెక్చరర్ గోపాల్ పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): జోగిపేటలోని ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో మాక్ ఎలక్షన్ ఆకట్టుకుంది. విద్యార్థులకు ఓటు హక్కు వినియోగించడంపై ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్, కరస్పాండెంట్ నాగేశ్వరరావులు అవగాహన కల్పించారు.

'దళితబంధు నిధులను ఖర్చు చేయాలి'



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కేవీపీఎస్ నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): దళితబంధుకు కేటాయించిన రూ.17,700 కోట్ల నిధులను తక్షణమే విడుదల చేయాలని కేవీపీఎస్ ఉపాధ్యక్షుడు మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు రామ్‌చందర్, జిల్లా కమిటీ సభ్యులు దాసు, మహేష్, ప్రభాకర్, దత్తు, నాయకులు మల్లేశం, రాజేష్, మొగులయ్య పాల్గొన్నారు.

సమాజహితం కోసం పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: పత్రికలు, పాత్రికేయులు సమాజహితం కోసం పనిచేయాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి సూచించారు. బుధవారం ఐజేయూ అనుబంధ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. అనంతరం ఖేడ్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనానజీబ్, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఫైసల్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, విష్ణు, జిల్లాతోపాటు వివిధ నియోజకవర్గాల బాధ్యులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డి మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ యూనియన్ కేలండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, యూనియన్ నాయకురాలు అనిత, శ్రీవాణి, వసంత సునంద, రాజు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **నేడు సాయిబాబా ఆలయంలో పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ఇశ్రితాబాద్‌లో గల సాయిబాబా ఆలయంలో గురువారం అభిషేకం, ప్రత్యేక పూజలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

◆ **12 మందికి కోవిడ్ పరీక్షలు**

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం 12 మందికి కోవిడ్ పరీక్షలు నిర్వహించారు. అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్ తెలిపారు.

◆ **అభివృద్ధికి సహకరించడం అభినందనీయం**

పటాన్‌చెరు టౌన్: రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధికి కృషిచేయడం అభినందనీయమని సర్పంచ్ ధరణి అన్నారు. బుధవారం ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడ్వాన్ ఎన్‌జీఓ సంస్థ మోడల్ స్కూల్ ప్రాజెక్టులో భాగంగా పార్కర్ కంపెనీ సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగేష్, సంస్థ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, కృపాకర్, లక్ష్మి, బాలజీ, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్‌లో కార్యకర్తలకు పెద్దపీట**

పటాన్‌చెరు: ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్షల నుంచి కార్యకర్తలు, సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పాశమైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్దారం విక్రంరెడ్డి, 30 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు చంద్ర శేకర్ రెడ్డి పాల్గొన్నారు.

◆ **పశువుల్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

జిన్నారం(పటాన్‌చెరు): పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని గుమ్మడిదల పశువైద్యాధికారి అరుణ సూచించారు. అనంతారం గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

◆ **రూ.2 లక్షల విరాళం**

పటాన్‌చెరు: మండలంలోని అక్క మహంకాళి దేవాలయానికి రూ. 2 లక్షల విరాళాన్ని అందించినట్లు కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన ఆలయకమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఆలయ నిర్మాణానికి తన వంతుగా ఆ సొమ్మును అందిస్తున్నట్లు తెలిపారు.

◆ **వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి**

వట్‌పల్లి(అందోల్): వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఈఓ భాగేష్ అన్నారు. బుధవారం మండలంలోని కేరూర్ గ్రామంలో కాడం తొలుచు పురుగు సోకిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదురు నారు నాటడం, రాత్రి తక్కువ ఉష్ణోగ్రతలు వంటి కారణాల వల్ల సోకిందన్నారు.

◆ **ఎంఈఓకు సన్మానం**

మునిపల్లి(అందోల్): డాక్టరెట్ అందుకున్న సందర్భంగా ఎంఈఓ దశరథ్‌కు కంకోల్ సర్పంచ్ విశ్వనాథం, ప్రధానోపాధ్యాయురాలు జయసుధ సన్మానం చేశారు. విద్యాకమిటీ చైర్మెన్ తుల్జరామ్, పంచాయతీ కార్యదర్శి సంతోష, వ్యవసాయ విస్తరణాధికారి లావణ్య, సంగమని, వనిత, వివేకానంద, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **ఏజీపీ హరినారాయణ వర్మకు సన్మానం**

జోగిపేట(అందోల్): జోగిపేట సివిల్ కోర్టు ఏజీపీగా నియమితులైన ఎస్.హరినారాయణ వర్మను బుధవారం ఏజీపీ చాంబర్‌లో కూకట్‌పల్లి కోర్టు మాజీ బార్ అసోసియేషన్ ఉపాధ్యాక్షుడు అనిల్‌బాబు సన్మానించారు. న్యాయవాదులు మల్లేశం, సారవెంకటేశంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

◆ **'మహనీయుల ఆశయ సాధనకు కృషి'**

జోగిపేట(అందోల్): అంబేద్కర్, పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం కేలండర్‌ను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు. కేవీపీఎస్ ఉపాధ్యక్షుడు అతిమేల మనిక్, బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు ఆనందం, పాల్గొన్నారు.

◆ **తెల్లాపూర్ మున్సిపల్ అభివృద్ధికి కృషి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ వార్డులలో అభివృద్ధి పనులపై చర్చించారు.

◆ **పనుల పరిశీలన**

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ రాజేంద్రకుమార్ బుధవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వైకుంఠ ధామం పనులను ఆయన పరిశీలించారు.

విద్యార్థులకు వంటల పోటీలు



ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులు తయారుచేసిన వంటలు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు వంటల పోటీలను నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని వంటలతో పాటు ముగ్గులు, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాంచందర్, నర్సింలు, నందుగౌడ్, దత్తు, రమేష్, నిఖిత, నవీన, ఇర్షద్ సుల్తానాలు పాల్గొన్నారు.

ముగిసిన మల్లికార్జున స్వామి జాతర



ప్రత్యేక పూజలో పాల్గొన్న నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): రాళ్లకత్వ గ్రామంలో నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు బుధవారం ముగిశాయి. చిట్కుల్ సర్పంచ్ నీలం మధుతో పాటు స్థానిక నాయకులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన



వరిపైరు పరిశీలిస్తున్న ఏఓ శశాంక్

కల్హేర్(నారాయణఖేడ్): యాసంగిలో కాండం తొలిచే పురుగు ఉధృతి అధికంగా ఉంటుందని ఏఓ శశాంక్ తెలిపారు. బుధవారం మండలంలోని కృష్ణాపూర్ శివారులో వరి పంట సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండు గుంటల నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరన్ గుళికలు నారు నాటడానికి వారం రోజులు ముందు వేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యావసాయ అధికారి ఎఈఓ కృష్ణావేణి పాల్గొన్నారు.